# అరణ్యం అంటుకొంది

— హిమ సాగరి

తన స్నేహితురాలు సౌందర్య వ్రాసిన ఉత్తరాన్ని అప్పటికి ఏ పదిసార్లో చదువుకుంది నీరజ.

ప్రియమైన నీరూ!

ఇలాంటి ఉత్తరం వ్రాయవలసి వస్తుందని కలలో కూడా ఊహించలేదు. కాని వ్రాయక తప్పదు. తలిదండ్రులకు, అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు, చెప్పుకోలేని బాధ నీకు చెబుతున్నాను. నా సమస్యను ఎలా పరిష్కరించి నాకు మనశ్శాంతి కలుగజేస్తావో నీ ఇష్టం.

నీకు తెలుసుగా. నాకు వివాహమంటే చిన్నతనం నుండి ఎంత అలర్జీయో. దీనికంతటికి కారణం మగ ఆడ ఎందుకు పెళ్ళిచేసుకుంటారో అదంటే నాకు అసహ్యం కావడమే. నాకు వివాహం అయి ఇప్పటికి సరిగ్గా మూడు నెలలు, వివాహానికి వచ్చినప్పుడు ఆయనతో ఒక్కసారి మాట్లాడ గానే నువ్వేమన్నావో తెలుసా. 'మీ ఆయన చాల మంచివాడే. చాలా అదృష్టవంతురాలివి' అన్నావు.

కాని వివాహమయిన మొదటి రాత్రే తెలిసింది. ఆయన ఎంత దుర్మార్గుడో. నాకు అదంటే అసహ్యమని. జీవితాంతం స్నేహితుల్లా ఉండిపోదామని, సర్వసేవలు చేస్తానని చెప్పాను. కాని ఆయన వినడే. ఎంత సేపటికి తనకు ఆ సుఖమే కావాలంటాడు. కాని ఈ రోజు వరకూ నేను మొండిగా ఎదురుతిరిగి మానం కాపాడుకుంటున్నాను.

ఈ మధ్య ఆయన కొత్త స్లోగను ఎత్తుకున్నాడు. 'నీకు విడాకులు ఇచ్చి మళ్లీ పెళ్లిచేసుకుంటా' నని. చూడు నీరూ! నిజంగా ఇలాగే జరిగితే నా తలిదండ్రులు నన్ను గౌరవిస్తారా. నేనెలా బ్రతకాలి. తలుపులేసుకుని ఒంటరిగా గదిలో పడుకున్నా నాకు భయమేస్తుంది. ఆయన ఆవేశం ఎలా ఉందంటే నన్ను బలవంతంగానయినా రేప్ చేసి అనుభవించేటట్లున్నాడు.

కాని ఆయన అలాంటి పనిచేసే కుసంస్కారి కాదని నా ఆత్మవిశ్వాసం. ఏదిఏమైనా నువ్వే నా సమస్యను పరిష్కరించి నా కాపురాన్ని నిలబెట్టాలి.

నీ రాకకోసం ఎదురుచూస్తూ,
నీ ప్రాణమిత్రురాలు,
సౌందర్య.

నీరజకు కూడా సౌందర్య పరిస్థితి విచిత్రంగా అనిపించింది. ఇంతకీ సతీష్ దేనికి పెళ్లిచేసుకున్నట్లు? ఈమెను కూర్చోపెట్టి మేపడానికా! అదేదో సామెత చెప్పినట్లు 'కుండలోని చద్దె కుండలోనే ఉండాల. మనవడి కడుపునిండాల' అన్న ముసలిదాని కథలా సౌందర్య ఉంటే సతీష్ విడాకులు ఇవ్వక ఏం చేస్తాడు అనుకుంది. పెళ్లికాకముందు ఏదో తమాషాకి సిగ్గుతోనో, భయంతోనో అలా అంటుందనుకుంటే ఇది నిజంగానే మొండిపట్టు పట్టిందే అనుకుంది.

ఆ రోజు సాయంత్రం భర్త వచ్చిన తరువాత అసలు విషయం చెప్పకుండా 'తన స్నేహితురాలు ఉత్తరం వ్రాసిందని, వెళ్ళాలని' అంది. 'రేపే వెళ్లవోయ్. ఐ హేవ్ నో అబ్జెక్షన్? అన్నాడు నీరజ భర్త కామేశ్వరరావు.

★ ★ ★

గుమ్మంలోనే స్నేహితురాలిని కౌగలించుకొని సూట్ కేసు అందుకుంది సౌందర్య.

''ఏడే మా మరిది ఎక్కడ'' అంది నీరజ చనువుగా.

''ఇప్పుడే భోంచేసి ఆఫీసుకు వెళ్ళారు. ఇక ఆయన తిరిగి వచ్చేది సాయంత్రం ఆరుగంటలకే.''

''భోజనం మాత్రం నువ్వే పెడుతున్నావన్న మాట'' అంది కొంటెగా.

ఆ మాటల్లోని అంతరార్థం గ్రహించిన సౌందర్య దిగులుగా ''ఒసే ఏదో నా బాధ తీరుస్తావని నిన్ను పిలిపిస్తే మంట ఎగదోస్తున్నావా'' అంది కళ్ల నీళ్ళు పెట్టుకుని.

దాంతో కరిగిపోయింది నీరజ. ''సారీ సౌందర్యా'' అంది ఆమె చేతులు పట్టుకుని.

''నాకు సారీ చెప్పాల్సిన అవసరం లేదుగాని ముందు స్నానం చేసిరా. భోజనం రెడీ చేస్తాను'' అంటూ వంటరూము వైపు దారితీసింది. నీరజ నవ్వుకుంటూ బాత్ రూములో దూరింది.

ఆ రోజు సాయంత్రం వరకూ ఆ మాట, ఈ మాట మాట్లాడుతూ స్త్రీపురుషుల కలయిక ప్రకృతి ధర్మమని, అందులో అసహ్యం గాని, తప్పుగాని లేదని ఎన్నోవిధాల నచ్చచెప్పింది నీరజ. కాని సౌందర్య ససేమిరా వినలేదు. సాయంత్రం ఆరున్నర గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చిన సతీష్ ఎంతో అభిమానంగా నీరజను పలుకరించి ఆమె క్షేమ సమాచారాలు పరామర్శించాడు.

ఆ రాత్రి సౌందర్యను సౌందర్య దేవతలా అలంకరించి భర్త గదికి పొమ్మంటే ససేమిరా వెళ్లనంది. 'వెళ్లకపోతే కోప్పడటమ్మా' అంది నీరజ. 'నిన్ను పిలిచింది దేనికి ఆ కోపం పోగొట్టడానికేగా. వెళ్లి ఆయన కోపం పోగొట్టు' అంది సౌందర్య. 'వెళ్తానమ్మా వెళ్తాను. మధ్యలో నాకొచ్చింది బాధ' అంటూ బయలుదేరింది నీరజ.

తెల్లని చీరలో అందంగా అలంకరించుకొని తన గదిలోకి రతీదేవిలా వచ్చిన నీరజను చూసి సతీష్‌కి నోట మాట రాలేదు. భయంగా లేచి కూర్చున్నాడు.

''ఫర్వాలేదు పడుకోండి. ఈ రోజు నేను సౌందర్య ప్లేసులో డ్యూటీ చేయడానికి వచ్చాను'' అంది కొంటెగా.

తలుపువేసి వచ్చి చేతిలోని పాలగ్లాసు అతనికిచ్చింది. అతను సంకోచిస్తూ పాలు త్రాగుతుండగా సగం త్రాగగానే మిగతా సగం తను త్రాగేసింది.

''మీరు పడుకోండి సతీష్‌గారూ. మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి'' అంది.

సతీష్ పడుకోగానే అతని రెండు కాళ్ల తన

ఒళ్లో పెట్టుకుంది. సతీష్ లేవబోయాడు. అతన్ని వారించింది నీరజ. మెల్లగా అతని కాళ్ల పిసుకుతూ అంది.

"ఈ రోజుల్లో మగవాళ్లకు మహా తొందరయ్యా. దానికి తగ్గట్టు ఆడవాళ్లకు మహా సిగ్గు. అందుకేనయ్యా పిల్లలకు సెక్సు ఎడ్యుకేషను ఉండాలో అని పెద్దవాళ్ల ఘోషించేది" అంది. తరువాత అతని దగ్గర్నుంచి అసలు విషయం రాబట్టింది.

అదేమిటంటే సతీష్ సౌందర్యను వేయి పట్టుకుంటే విసిరికొడ్తుందట. జుట్టు విరబోసుకుంటుందట. వెక్కి వెక్కి ఏడుస్తుందట. నేలమీద పడుకుని దొర్లుతుందట. ఈ పరిస్థితుల్లో తానేం చేయాలని అడిగాడు.

"సతీష్‌గారూ. క్రొత్తగా కొన్న స్కూటర్‌ను డ్రైవ్ చేయాలంటే ఎంత కష్టమో మీకు తెలియంది కాదు. బ్రేకులు స్లిప్ అవుతుంటాయి. హారను సరిగా మోగదు. మధ్యమధ్యలో అకారణంగా ఆగిపోతుంది. అదే మూడు సర్వీసులయిన తరువాత చూడండి. బండి రోడ్డుమీద జోరీగలా పరుగెడుతుంది. అనుకున్నప్పుడు సడెన్ బ్రేకులు పడుతాయి. అన్నీ సక్రమంగా పనిచేస్తాయి. ఉదాహరణకు రెండేళ్లక్రితం పెళ్లయిన నేను సర్వీసు అయిన బండిని. సౌందర్య కొత్త బండి" అతని మోకాళ్ల పైన ఒత్తుతూ అంది నీరజ.

"అవును... అవును... కానండీ" ఏదో మాట్లాడబోయాడు. కాని నీరజ మృదువైన స్పర్శకు



అతనిలో నిద్రాణమై ఉన్న కోరికలు లేచి బుసలు కొడుతున్నాయి.

"ఇంకా మీకు చెప్పాల్సినవి చాలా ఉన్నాయి. కొద్దిగా జరగండి" అంటూ అతని ప్రక్కన చోటు చేసుకుని పడుకుంది.

ఆ రోజు నుంచి వరుసగా పదిరోజులు రాత్రి పది గంటలకు సతీష్ గదికి వెళ్లడం, ఉదయం అయిదు గంటలకు వచ్చి సౌందర్య ప్రక్కన పడుకోవడం చేస్తోంది నీరజ.

పదకొండవరోజు సాయంత్రం సౌందర్యను అందంగా అలంకరించి "వెళ్లి చూడు నీ భర్తను ఎంతలా మార్చేసానో. నిన్ను ఎంత గౌరవంగా చూస్తాడో. నీకేది ఇష్టమో అది అతనికి ఇష్టమయ్యేలాగా, నీకు ఏది అయిష్టమో అది అతనికి అయిష్టమయ్యేలాగా చేసాను" అంది నీరజ.

నీరజ బలవంతం మీద సౌందర్య తెల్లచీర కట్టుకుని, తెల్ల జాకెట్టు ధరించింది. ఆమెకు చక్కగా జడవేసి, తలనిండా మల్లెపూలు పెట్టింది. వద్దన్నా వినకుండా శరీరమంతా సెంటు చిలకరించింది.

"ఏమిటే ఇదంతా. ఏదో చేస్తానని నిన్ను పిలిపిస్తే మరేదో చేస్తున్నావు" అంది కోపంగా సౌందర్య.

నీరజ సిగ్గుగా నవ్వి "నీ వ్రతానికి ఏమీ భంగం రాదులేవే తల్లీ. ఆయనకి అన్నీ చెప్పివచ్చాను. నిన్నేదయినా చేస్తే తలుపుతట్టు. వాకిలి దగ్గరే ఉంటాను" అంది.

సౌందర్య ముఖం ఎర్రబారింది. నీరజ బలవంతం మీద అతని గదిలోకి వెళ్లింది.

★ ★ ★

డన్‌లప్ పరుపుమీద పరచిన తెల్లని దుప్పటి మీద కూర్చుని ఉన్న సతీష్ లేచి వచ్చి తలుపు వేసాడు. తరువాత మెల్లిగా ఆమె నడుము చుట్టూ చేయివేసి దగ్గరకు లాక్కున్నాడు. సౌందర్య అతన్ని విసురుగా నెట్టివేసింది.

"సౌందర్యా నిన్ను నేనేమీ చేయను. నువ్వు చెప్పినట్లు మనం ఫ్రెండ్సుగానే ఉందాం. అంత మాత్రాన నిన్ను స్పర్శించకూడదా" అంటూ ఆమె చేయి పట్టుకున్నాడు.

సౌందర్యను నడిపించుకుని తీసుకువెళ్ళి మంచం మీద తన ప్రక్కనే కూర్చోబెట్టుకున్నాడు.

"సౌందర్యా. నా పొరబాటును క్షమించు. నీకు విడాకులు ఇస్తానని నీ మనసును కష్టపెట్టాను కదూ. ఇక అలాంటివి మనసులో పెట్టుకోకు. ఇద్దరం స్నేహితుల్లా కలిసిమెలిసి బ్రతుకుదాం ఏం" అన్నాడు.



## సెక్సీగా నటిస్తున్న జూహీ

లుటేరే చిత్రంలో జూహీచావ్లా మొదటిసారి సెక్సీగా నటించింది. ఇన్ని రోజులు సెక్సీ ఎక్స్‌పోజులు ఇవ్వని జూహీ ఇపుడు ఎందుకిలా పచ్చిగా నటిస్తుంది? అని ఆమె అభిప్రాయం అడిగితే—

ఇంతవరకు నేను ఒకే టైప్ చిత్రాల్లో నటించాను. ఇపుడు నా ఇమేజ్ నిలుపుకోవాలంటే కొద్దిపాటి సెక్సీ సీన్స్‌లో నటించాలి. అందుకే నటిస్తున్నాను.

సౌందర్య మనసు ఆనందంతో గంతులు వేసింది. ఇంత కాలానికి తన భర్త మారాడు. ఇదే తను కోరేది. ఇదంతా స్నేహితురాలు నీరజ చలవ అనుకుంది.

"అయితే ఇప్పుడు ఎందుకు గదికి పిలిపించారు" సందేహంగా అడిగింది.

"సౌందర్యా స్నేహితులంటే ఎలా ఉండాలి. మనసులు కలవాలి. మమతలు పెరగాలి. ఆనందంగా ఒకరికొకరు మాట్లాడుకోవాలి. ఒకే బెడ్ మీద పడుకున్నంత మాత్రాన నిన్ను కాదని ఆ పని చేస్తానా."

"ప్రామిస్" అంది చేయి చాపి.

"ప్రామిస్. అయితే నువ్వు కోరితే మాత్రం కాదనను."

"ఛ... నేనెందుకు కోరుతాను" అని అంతలోనే సిగ్గుపడిపోయింది.

"సరే పోనీలే ఈ పాలు త్రాగు" అంటూ ఆమె గడ్డం ఒక చేత్తో పట్టుకుని ఇంకో చేత్తో ఆమె పెదవులకు పాలగ్లాసు అందించాడు.

"నేను త్రాగుతానులే" అంటూ విడిపించుకోబోయింది.

"అదేగదా నీతో పేచీ. ఫ్రెండ్సంటే ఫ్రెండ్సే" అంటూ పాలు సగం త్రాగించి మిగతా పాలు తను త్రాగాడు.

తరువాత ఆ మాటా, ఈ మాటా మాట్లాడుతూ—

"సౌందర్యా నీకు కుడివైపు బుగ్గ మీదున్న ఈ పుట్టుమచ్చ ఎడమ వైపుంటే ఎంత బాగుండేది" అంటూ ఆమె నున్నని కుడిబుగ్గను ఎంతో ఆప్యాయంగా నిమిరి తరువాత ఎడమ బుగ్గను నిమిరాడు.

అతని చేతి స్పర్శకు ఆమె శరీరం ముడుచుకుపోతోంది. కాని అతన్ని వారించలేకపోతోంది. అదేమంటే అతను "మనం ఫ్రెండ్స్' అంటున్నాడు. అతని మూడ్‌ని చెడగొట్టి అతని చేత విడాకులు తీసుకునే కంటే ఇలా కొంతసేపు భరిస్తేనే పోతుంది.

ఎలాగూ తనను పాడుచేయనని ప్రామిస్ చేసాడు కదా. ఇక ఏం చేస్తే ఏం అనుకుంది.

"సౌందర్యా! చీర తెల్లదైనా ఈ నల్ల అంచు చూడు ఎంత నైస్‌గా ఉందో" అంటూ ఆమె గుండెల మీదున్న చీర అంచును పట్టుకుని చూస్తున్నట్లు నటిస్తూ ఆమె ఉన్నతమైన వక్షోజాలను స్పర్శిస్తూ కొన్ని నిముషాలు ఉండిపోయాడు.

ఆ స్పర్శ ఆమెకేదో వింత అనుభూతిగా ఉంది. ఆ చేయి అలాగే శాశ్వతంగా అక్కడే ఉండిపోతే బాగుణ్ను అనిపించింది ఆమెకు. అక్కడ్నుంచి చేయి తీసిన సతీష్ ఏదేదో మాట్లాడుతూ ఉండిపోయాడు.

తరువాత "ఈ రోజుల్లో పుట్టాల్సిందానివి కాదు సౌందర్యా నువ్వు. నేడు చూడు ఫాషన్ ఎలా ఉందో. అందరు ఆడవాళ్లూ బొడ్డుక్రిందికి చీరకడుతుంటే నువ్వేమిటి ఇలా" అంటూ ఆమె పల్చటి పొట్టను నాజూకుగా నిమిరాడు.

ఆ స్పర్శ ఆమెలో ఏదో విద్యుచ్ఛక్తిని పాకించింది. అతని చేతిని నెట్టివేసే శక్తిని కూడా కోల్పోయింది సౌందర్య. అతని చేయి ఇంకా ముందుకు పోయేసరికి గాని ఆమె ఈ లోకంలోకి రాలేదు. వచ్చిన వెంటనే అతని చేతిని సున్నితంగా నెట్టివేసింది.

"సారీ సౌందర్యా" అంటూ లేచి వెళ్లి టేబులు మీదున్న ఒక పుస్తకం తీసుకువచ్చాడు.



## అనిల్ కపూర్ తన సెక్రెటరీ మొహం చూస్తే...

పొద్దున్నే లేచి వాడి మొహం చూశాను. అందుకే ఇలా అయ్యింది అని చాలా మంది అంటుంటారు. ఇపుడు మన హీరో అనిల్ కపూర్ కూడా ఇలానే అంటున్నాడట. పొద్దున్నే లేచి తన సెక్రెటరీ రిక్కూ మొహం చూస్తే తన పనులు ఏమీ సరిగ్గా జరగవట. గమ్మత్తయిన విషయము ఏమిటంటే రిక్కూ కూడా ఇలానే భావిస్తున్నాడట!

మరి ఇద్దరు కలిసి వుండడం ఎందుకట?

"సౌందర్యా. దీంట్లో తమాషా బొమ్మలున్నాయి. చూద్దామా" అన్నాడు హుషారుగా.

"వద్దండీ. నాకు నిద్రవస్తోంది" అంది బెడ్ మీద పడుకుంటూ.

"పోనీలే పడుకుని చూద్దాం" అంటూ ఆమె ప్రక్కనే పడుకుని పుస్తకం తెరిచాడు.

సౌందర్య అతని శరీరానికి తగలకుండా ప్రక్కకు జరిగి అతను చూపించిన బొమ్మవైపు చూసింది. అందులో ఆడామగా నగ్నంగా ఉన్నారు. దేవాలయాల మీద బొమ్మల్లా ఇద్దరూ ఒక రకమయిన బంధంలో ఉన్నారు.

"ఛీ... చాలా అసహ్యంగా ఉన్నాయి" అంది కళ్లు మూసుకుని.

"సౌందర్యా ఇదేమీ అసహ్యం కాదు. దేవాలయాల మీదున్న బూతు బొమ్మల్ని పట్టించుకుంటే ఎవరయినా దేవాలయాల్లోకి అడుగు పెడతారా. అందులో పరమ భక్తురాలివి. నీకు తెలియందేముంది" అంటూ ఆమెను ఉబ్బించి, ఇదిగో ఇది చూడు. ఇది 'ఉత్ఫుల్లక బంధం', ఇది 'విజృంభిత బంధం', ఇది 'ఇంద్రాణీ బంధం', ఇది 'కర్కాటక బంధం', ఇది 'పద్మాసన బంధం', ఇది 'తురగాధిరూఢక బంధం', అంటూ ఒక్కో బొమ్మను చూపిస్తూ, ఆ బంధకాన్ని గురించి వివరిస్తూ అన్నీ బొమ్మలు చూపించాడు. ఆమె తనకు తెలియకుండానే అన్నీ చూసింది.

సతీష్ పుస్తకం మూసి టేబులు మీదికి విసిరేసి "సౌందర్యా నాకు నిద్రవస్తోంది. పడుకోబోయే ముందు మన స్నేహానికి శాశ్వతమైన గుర్తుగా ఒక ముద్దు తీసుకుంటాను" అంటూ ప్రక్కకు తిరిగి తన శరీరాన్నంతా ఆమె శరీరం మీదికి చేర్చి ఆమె పెదవులకు తన పెదవులు కలిపి అయిదు నిముషాల సేపు గాఢంగా చుంబించి ప్రక్కకు తిరిగి పడుకున్నాడు.

అతని లాలాజలపు స్పర్శ ఆమె నరాల్లోకి పెథిడ్రిక్ ఇంజెక్షన్‌లా ప్రవేశించింది. శక్తి కోల్పోయిన దానిలా అలాగే ఉండిపోయింది. కొద్ది సేపటికి మత్తు వదలిన ఆమెకు శరీరమంతా వివిధమైన కోర్కెలతో నిండిపోయింది. ఇంతకు ముందు అతని స్పర్శలోని ప్రతి అనుభూతి ఇప్పుడు గుర్తుకు రాసాగాయి. మరలా పుస్తకం తీసుకుని అన్నీ బొమ్మలు పరిశీలించి చూసింది. అతను ఒక్కో బొమ్మకు ఇచ్చిన వివరణ గుర్తుకు వచ్చింది.

ఆమె శరీరంలోంచి వేడి ఆవిర్లు వస్తున్నాయి. ఉద్రేకంతో చిన్నగా వణకసాగింది. ఇక తట్టుకోలేననుకుంది. జాకెట్టు చీరతీసి దూరంగా విసిరివేసి బ్రా, లంగాతో మిగిలిపోయింది. ప్రక్కనే వెల్లకిలా పడుకుని గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు సతీష్. అతని బలమైన చేతులు, విశాలమైన వక్షస్థలం, దాని మీద ఉద్యానవనంలా చిక్కగా పెరిగిన వల్లిని వెంట్రుకలు ఆమె ఆవేశాన్ని రెండింతలు చేసాయి. సిగ్గు, బిడియం వదిలివేసి ఆకలిగొన్న పులిలా అతని మీద పడిపోయింది.

తన గుండెల మీద పడిన మెత్తని బరువుకు ఉలిక్కిపడి లేచిన సతీష్ "తప్పు సౌందర్యాలే" అన్నాడు.

"ఇది తప్పుకాదు ఒప్పే" అంది ఆకలిగొన్న పులిలా.

"నేను ఆ పని చేయనని ప్రామిస్ చేసాను"

"అది నాకిష్టం లేనప్పుడు కదా. ఇప్పుడు ఇష్టపడుతున్నాను" అంది ఆమె ఆబగా. ఆమె కళ్లు అగ్నిగోళాల్లా మెరుస్తున్నాయి. రోజంతా ఆహారం దొరకని బిచ్చగాడి ముందు పంచభక్ష్య పరమాన్నాలు పెట్టినట్లుంది ఆమె పరిస్థితి.

చిక్కగా కొమ్మలతో అల్లుకుని బ్రహ్మాండమైన అడవిని కూడా ఒక చిన్న అగ్గిపుల్ల వెలిగించి తగులబెట్టవచ్చు. మనం చేయవలసిందల్లా ఓ మూల అగ్గిపుల్ల అంటించి కూర్చోవడమే. అడవి దానికదే తగులుకుంటుంది. అది ఇన్నిరోజులూ నీరజ తనకిచ్చిన ట్రైనింగ్‌లోని సూక్ష్మ రహస్యం. అలాగే తను సౌందర్య శరీరంలోని సున్నితమైన భాగాలను మృదువుగా స్పర్శించి వదిలేశాడు. అంతే ఆ అగ్ని దావానలంలా వ్యాపించి సౌందర్య రక్తాన్ని మరగించింది. ఆ మంటల్ని చల్లార్చమని వేడుకుంటోంది సౌందర్య.

తన కళ్లలోకి దీనంగా చూస్తున్న సౌందర్యను ఇక బాధపెట్టలేక ఆమె మంటల్ని చల్లార్చడానికి పూనుకున్నాడు, ఆమె స్నేహితురాలు నీరజకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ.

●

